# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 4 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 4, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12




బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ శ్రీదేవి, అధికారులు



రాఘవరెడ్డిపేటలో నూతన జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# ప్రజల ఆశీర్వాదమే కొండంత అండ

- సీఎం కేసీఆర్ చొరవతోనే నియోజకవర్గ అభివృద్ధి
- ప్రజా సేవలో అలసట ఉండదు.. నిత్యం తోడుంటా.. అభివృద్ధిలో ముందుంటా.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్ల మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
- రూ. 5.51 కోట్లతో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

8లో

నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే తనకు కొండంత అండ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంటరమణారెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన టేకుమట్ల మండలంలో ఉదయం ఏడు నుంచి రాత్రి వరకు సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో రూ.5.51 కోట్లతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంపస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవలో అలసటన్నదే రావడంలేదని ఇది తన అదృష్టమన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో భూపాలపల్లిని అన్నివిధాలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నిత్యం అందుబాటులో ఉంటూ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. పనిచేసేవారిని ఆదరించాలని కోరారు.

*- టేకుమట్ల, అక్టోబర్ 3*

# 27 రంగులు.. 25 డిజైన్లు

## ఆడబిడ్డలకు సర్కారు కానుక

**ములుగు, జయశంకర్ జిల్లాలకు చేరిన చీరెలు**

- భూపాలపల్లిలో 277 రేషన్ షాపుల ద్వారా 1,54,532 మందికి, ములుగులో 222 షాపుల ద్వారా 1,12,840 మందికి..
- నేటి నుంచి పంపిణీకి ఏర్పాట్లు
- లబ్ధిదారులకు అందజేయనున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు
- ములుగులో ప్రారంభించిన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు సర్కారు కానుక అందించనుంది. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్న ప్రభుత్వం ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో పండుగకు దూరంగా ఉండవద్దనే ఉద్దేశంతో కానుకలు అందిస్తున్నది. బతుకమ్మ సందర్భంగా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా జరీతో పాటు వివిధ రంగులతో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరెలను తయారు చేయించింది.

ములుగు, జయశంకర్ జిల్లాలకు 27 రంగులు, 25 డిజైన్ల చీరెలు వచ్చాయి. కాగా, ఈ సారి మహిళలతో పాటు వృద్ధులు కట్టుకోవడానికి 6మీటర్లు, 9 మీటర్ల చీరలను ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేయించింది. భూపాలపల్లిలో 277 రేషన్ షాపుల ద్వారా 1,54,532 మందికి, ములుగులో 222 షాపుల ద్వారా 1,12,840 మందికి సారెలు అందనున్నాయి. నేటి నుంచి చీరెలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ములుగు ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి జిల్లా కేంద్రంలోని లబ్ధిదారులకు మంగళ వారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు.

*- జయశంకర్ భూపాలపల్లి/ ములుగు, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ)*

2లో






పదో తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

- విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి
- పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

3

# ఉక్కు ఫ్యాక్టరీకి ఉరి?

- బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై నోరు మెదపని ప్రధాని మోదీ
- విభజన హామీని నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం విఫలం
- పరిశ్రమ కోసం తొమ్మిదేళ్లుగా నిరీక్షణ
- కేంద్రం తీరుపై తెలంగాణ ప్రజల మండిపాటు
- ప్రధాని నిజామాబాద్ పర్యటనతో చర్చనీయాంశం
- మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేదెప్పుడంటూ ట్విట్టర్ వేదికగా ప్రధానికి మంత్రి కేటీఆర్ సూటి ప్రశ్న

IV

# ఇస్మార్ట్ పోలీసింగ్

- కార్పొరేట్ హంగులతో హనుమకొండ మోడల్ పోలీస్‌స్టేషన్
- వేగంగా ప్రజలకు చేరువై.. సత్వర న్యాయమే లక్ష్యం
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- 5ఎస్ సిస్టం, ఈ-ఫైల్స్ విధానం అమలు

- మధ్య పేజీలో

